NAMASTHETELANGAANA.COM ePaper

# ఇక నాణ్యతతో రోడ్డు పనుల

- రెండేళ్లలో రోడ్లన్నింటినీ అభివృద్ధి చేస్తాం
- జగిత్యాల-వరంగల్ ఫోర్‌లేన్‌కు ప్రతిపాదనలు సిద్ధం
- రాజీవ్ రహదారిపై మూలమలుపులను తొలగిస్తాం
- రోడ్డు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ



మాట్లాడుతున్న సునీల్ శర్మ

**కార్పొరేషన్, నమస్తే తెలంగాణ :** రానున్న రెండేళ్లలో రూ.9వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రోడ్లన్నింటినీ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రోడ్డు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కొత్తపల్లి, హుస్నాబాద్ రోడ్డు, ఎల్కతుర్తి, సిద్దిపేట రోడ్, హుజూరాబాద్-పరకాల రోడ్డుతో పాటు 11 రోడ్డు పనులు, మూడు వంతెనలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో వినియోగిస్తున్న మల్టీపర్పస్ వాహనాన్ని జిల్లాకేంద్రంలో పరిశీలించి, తద్వారా అందే వివరాలను స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో రోడ్డు నిర్మాణ పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో రూ.135 కోట్లతో 26 రోడ్ల పనులు సాగుతున్నాయని తెలిపారు. గోదావరి పుష్కర సంబంధ పనులన్నింటినీ వచ్చే నెల 15లోగా పూర్తిచేస్తామని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రోడ్ల నాణ్యత తెలుసుకునేందుకు ఆధునిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారి మన రాష్ట్రంలో ఇంటర్నేషనల్ రోడ్డు సర్వే ఇన్‌స్ట్రుమెంట్ వాహనాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా రోడ్డు నిర్మాణానికి ముందు స్థితి, తర్వాత స్థితి, నాణ్యత ప్రమాణాల సమస్త సమాచారం తెలుస్తుందని వివరించారు. తద్వారా ఎలాంటి అక్రమాలకు ఆస్కారం ఉండదని తెలిపారు. పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని రోడ్లను నాలుగు, డబుల్‌రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 5వేల కిలోమీటర్ల రోడ్లకు ఇరువైపు రెండు, మూడు వరుసల్లో పెద్ద ఎత్తున హరితహారం కింద మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహదేవ్‌పూర్‌లో రింగ్‌రోడ్డు పనులను వచ్చే ఏడాది మే నాటికి పూర్తిచేస్తామని తెలిపారు. రాజీవ్ రహదారిలో ఉన్న మూలములుపులను తొలగించేందుకు దృష్టిపెట్టామని పేర్కొన్నారు. కేజీవీల్స్‌తో రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేయాలని ఇప్పటికే జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. జగిత్యాల-వరంగల్ రోడ్డును నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయన్నారు. సమావేశంలో ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ రవీందర్‌రావు, జిల్లా అదనపు జేసీ నాగేంద్ర, ఆర్ అండ్ బీ ఎస్ఈ చందులాల్ పాల్గొన్నారు.



మల్టీపర్పస్ వాహనంలో రోడ్డు పనుల నాణ్యతను పరిశీలిస్తున్న సునీల్ శర్మ

## రవాణా ఆదాయంపై దృష్టిపెట్టాలి

**తిమ్మాపూర్ :** రవాణా ఆదాయంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సునీల్‌శర్మ పేర్కొన్నారు. తిమ్మాపూర్‌లోని ఆర్టీఏ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి సేవలు, సిబ్బంది వివరాలు, ఏర్పాట్లు, సౌకర్యాలను డీటీసీ మీరాప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కోట్లాది



మానిటర్‌పై రోడ్డు నాణ్యత వివరా

రూపాయలు వెచ్చించి నిర్మించిన
క్టర్ కేజీవీల్స్ నడపవద్దని, ఇకపై
నమోదు చేయడంతో పాటు అరె
హెచ్చరించారు. అలాగే గ్రానై
పరిమితికి మించి వెళితే కేసుల
చేస్తామన్నారు. కార్యాలయంల
కొరత తీర్చేందుకు చర్యలు తీస
మని చెప్పారు. కిందిస్థాయి సిబ్బ
సోర్సింగ్ ద్వారా భర్తీ చేయనున
రు. లైసెన్స్ కార్డుల కొరత ఉంద
లు ఆయన దృష్టికి తీసుకెళ్లగ
నిర్ణయం తీసుకుంటామన్నారు
ల్లాకు మొదటిసారి వచ్చానని,
రోజుల్లో మళ్లీ వస్తానని చెప్పారు.
కార్యాలయ ఆవరణలో సిబ్బం
మొక్కలు నాటారు. ఇక్కడ ఇన్
శ్రీనివాస్, ఎంవీఐలు కొండాల్‌ర
స్‌రెడ్డి, ఏఎంవీఐ రజనీబాయి ఉ



తిమ్మాపూర్:మొక్కలు నాటుతున్న